# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

శనివారం 28 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 28, 2023

SIDDIPET

పేజీలు : 12
PAGES


## కాంగ్రెస్ అంటేనే నాటకం.. నయవంచనకు కేరాఫ్ అడ్రస్

- కాంగ్రెసోళ్ల మాటలింటే మోసపోతం..గోస పడ్తం..
- చెవులతో విన్నది నమ్మకండి..కండ్లతో చూసి ఓటేయండి
- కాంగ్రెస్‌వి ఝూటా మాటలంటూ మంత్రి హరీశ్‌రావు ఫైర్
- అందోల్ పోతులబొగుడలో ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో అలయ్ బలయ్
- గులాబీమయమైన అల్లాదుర్గం, వట్‌పల్లి రోడ్డు
- క్రాంతికిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు
- కడుపుబ్బా నవ్వించిన 'జబర్దస్త్' నటులు



మంత్రి హరీశ్‌రావును ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్న అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

# కేసీఆర్ అంటేనే నమ్మకం

### విశ్వసనీయతకు మారుపేరు



మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

**కాంగ్రెస్ అంటేనే నాటకం,** నయవంచనకు కేరాఫ్ అడ్రస్ అని..కేసీఆర్, బీఆర్ఎస్ అంటే విశ్వసనీయత, నమ్మకానికి మారుపేరని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే ఝూటా మాటలు వింటే మోసపోతం, గోసపడ్తమని.. చెవులతో విన్నది నమ్మకుండా.. కండ్లతో చూసి ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా పోతులబొగుడ చౌరస్తాలోని పత్తిమిల్లు ప్రాంగణంలో ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ నిర్వహించిన అలయ్‌బలయ్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఇంటి బిడ్డలా ఉంటాడని, ఆ మంచితనమే నేటి అశేష జనవాహినికి నిదర్శనమన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదన్నారు. పాలపిట్టలాంటి మంచి మనసున్న సీఎం కేసీఆర్ తెలంగాణ సాధించి, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే నంబర్‌వన్‌గా నిలబెట్టారన్నారు. కాంగ్రెస్ పాలనకు ప్రత్యక్ష సాక్ష్యం పక్క రాష్ట్రం కర్ణాటక పరిస్థితులే నిదర్శమని మంత్రి పేర్కొన్నారు. రైతుల కష్టాలు 60 ఏండ్ల పాలనలో ఏనాడూ గుర్తుకు రాలేదని, ఎన్నికలు రాగానే అబద్ధపు వాగ్దానాలతో రైతులను కాంగ్రెస్ మోసగించాలనే ప్రయత్నం చేస్తుందన్నారు.

– అందోల్, అక్టోబర్ 27



సభకు హాజరైన జనం



కొమురవెల్లి మండలం ఐనాపూర్‌లో 'పల్లా'కు అపూర్వ స్వాగతం పలుకుతున్న మహిళలు

## మల్లన్న ఆశీస్సులతో అభివృద్ధి

7

- మాట తప్పని మహనీయుడు సీఎం కేసీఆర్
- ప్రజల ఆకాంక్షల మేరకు చేర్యాల రెవెన్యూ డివిజన్
- జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- కొమురవెల్లి మండలంలో విస్తృత ప్రచారం

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

2

- అక్రమాలపై ఫిర్యాదుకు సీవిజిల్ యాప్
- పూర్తయిన మొదటి రౌండ్ ర్యాండమైజేషన్
- ప్రిసైడింగ్, సెక్టోరియల్ అధికారులకు శిక్షణ పూర్తి
- జిల్లాలో మొత్తం ఓటర్లు 9,25,398
- మొత్తం పోలింగ్ కేంద్రాలు 1,151

**అసెంబ్లీ ఎన్నికలు సజావుగా** నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేసేందుకు ఎన్నికల అధికారులు రంగంలోకి దిగారు. అక్రమ డబ్బు పంపిణీ, మద్యం సరఫరాకు అడ్డుకట్ట వేయడానికి "సీవిజిల్" యాప్‌ను ఎన్నికల సంఘం తీసుకొచ్చింది. నిఘా బృందాలు సమర్థవంతంగా విధులు నిర్వహించేలా శిక్షణ నిర్వహించారు. ప్రిసైడింగ్, సెక్టోరియల్ అధికారులకు వీవీ ప్యాట్ మిషన్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లపై ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని దుబ్బాక, సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మొదటి రౌండ్ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తిచేశారు. జిల్లాలో మొత్తం 9,25,398 మంది ఓటర్లు ఉండగా.. 1,151 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో మహిళా ఓటర్లు 4,68,140 మంది, పురుష ఓటర్లు 4,57,178 మంది ఉన్నారు.

– సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 27



రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో ఈవీఎం, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ (ఫైల్)

- బీఆర్ఎస్ సర్కారుతోనే అన్ని వర్గాలకు సమన్యాయం
- కారు గుర్తుకు ఓటేస్తేనే ప్రగతి పరుగులు
- హుస్నాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్

## అభివృద్ధిని చూసి ఆదరించండి

8



వెన్నంపల్లిలో మాట్లాడుతున్న హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో గులాబీపార్టీలో చేరుతున్న అక్బర్‌పేట-భూంపల్లి మండలం రుద్రారం బీజేపీ నాయకులు

## గులాబీ జెండాను ఎగరవేస్తాం

ఉద్యమాల పురిటి గడ్డ దుబ్బాక

3

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి
- మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండలాల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు షాక్
- కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక
- అభివృద్ధికి ఆకర్షితులై గులాబీ పార్టీలో చేరినట్లు ప్రకటన